ప్రజాశక్తి

శనివారం 6 డిసెంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

సభలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, తిరువూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

కేరళ తరహా విద్యా విధానం అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు డిమాండ్

ప్రజాశక్తి - తిరువూరు : కేరళలో అమలు జరుగుతున్న విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసినప్పుడే పేద, మధ్యతగతి విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లగలుగుతారని మాజీ ఎంఎల్‌సి, జనవి జ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా 53వ మహాసభ శుక్రవారం తిరువూరులో ప్రారంభమైంది. ముందుగా మధిర రోడ్డు ఫ్యాక్టరీ సెంటర్ నుండి బోసుబొమ్మ సెంటర్, జైబావి సెంటర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వరకు విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అనంతరం జిల్లా అధ్యక్షులు కుమార్ స్వామి అధ్యక్షతన అక్కడ జరిగిన బహిరంగ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎండ కట్టారు. విద్యా విధానాన్ని అమలుచేయడంలో దేశంలోనే కేరళ రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నా రు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్ల పోస్టులు 4,800 ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక, పాఠశాలలో పూర్తి స్థాయిలోను, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా మెగా పేరెంట్స్ డే పేరుతో ప్రభుత్వం రూ.600 కోట్లు ఖర్చు పెడుతోందని లక్ష్మణరావు విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందన్నారు. దీంతో చదువు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వటానికి కళాశాలల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం తీసు కొచ్చిన జీఓ నంబర్ 77 ను రద్దు చేస్తానని పాదయాత్రలో విద్యార్థులకు హామీ ఇచ్చిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా హామీని నిలబెట్టుకోలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ (మిగతా 2లో)

అమృత 2.0 స్కీంలో లోకల్ బాడీ షేర్ పరేషాన్

- కార్పొరేషన్, మున్సిపాల్టీల్లో రూ.181.31 కోట్ల పనులకు టెండర్లు
- పట్టణాలు చెల్లించాల్సిన వాటా రూ.45.42 కోట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'అమృత 2.0 స్కీంలో చేపట్టే పనుల్లో అర్బన్ లోకల్ బాడీ షేర్ పట్టాణాలకు భారంగా మారుతోంది. తాజాగా ఈ స్కీం కింద జిల్లాలోని మచిలీపట్నం నగరపాలక సంస్థ, తాడిగడప, గుడివాడ, పెడన మున్సిపాల్టీల్లో వివిధ పనులకు రూ.181.31 కోట్లతో అర్బన్ హెల్త్ డిపార్టుమెంట్ టెండర్లు ఆహ్వానించింది. దీనిలో 25.06 శాతం రూ.45.42 కోట్లు అర్బన్ లోకల్ బాడీ షేర్‌గా చెల్లించాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మొత్తం నిధులను సమకూర్చడం ఒక సమస్యగా ఉంది. భవిష్యత్‌లో ఆయా పట్టణాల్లో పాలకవర్గ నిర్ణయాలకు ప్రాధాన్యత తగ్గి ప్రభుత్వాలు సూచించిన స్కీంలకు నిధులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనే చర్చ జరుగుతోంది. పట్టణాల్లో ప్రజల తాగునీటి అవసరాలు, మురుగునీటి శుద్ధి పనులు పట్టాలెక్కించేందుకు అమృత 2.0 స్కీంను తీసుకు వస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. దీనిలో భాగంగానే మచిలీపట్నం నగరపాలక సంస్థలో పేదల నివాస ప్రాంతాల్లోకి తాగు నీరు సరఫరా మెరుగుపరిచేందుకు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సౌకర్యానికి, సబ్ జైల్ ప్రాంతంలో అవుట్ ఫాల్ డ్రయిన్ల నిర్మాణానికి రూ.70 కోట్లా 62 లక్షల 4 వేలతో టెండర్లు ఆహ్వానించింది. ఈ మొత్తంలో రూ.19 కోట్లా 6 లక్షల 50 వేలను అర్బన్ లోకల్ బాడీ షేర్ చెల్లించాల్సి ఉంది. తాడిగడప మున్సిపాల్టీలో పేదల ఇంటికి తాగునీటి సరఫరా, కుళాయి కనెక్షన్ల మంజూరుకు రూ.20.27 కోట్ల వ్యయ అంచనాలో రూ.3.34 కోట్లు, పెడనలో రూ.4.28 కోట్లకు రూ.64 లక్షలు, గుడివాడలో వాటర్ సప్లయ్ కుళాయి కనెక్షన్లు, సీవరేజెస్ నెట్‌వర్కుకు రూ.86.14 కోట్ల టెండర్‌కుగాను రూ.21.79 కోట్లు మున్సిపాల్టీ నిధుల నుంచి చెల్లించాలి.

డ్రయినేజీ సమస్యకు మోక్షమెప్పుడో !

మచిలీపట్నంలో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. 2008లో ప్రణాళికలు రూపొందించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన గ్రాంట్లను విడుదల చేయకపోవడం సమస్యగా మారింది. అమృత 2.0 లో సైతం నామమాత్రంగానే డ్రైయినేజీకి కేటాయించారు. నగరపాలక సంస్థలో ప్రధాన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

రేపు ఎంబివికెలో ఆరోగ్య సదస్సు

విజయవాడ : ప్రజారోగ్య వేదిక (పిఎవి) ఆధ్వర్యాన ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు ఆరోగ్య సదస్సు నిర్వహించనున్నట్లు వేదిక ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. జన్ స్వాస్థ్య అభియాన్ (జెఎస్ఎ) వ్యవస్థాపకులు డాక్టర్ అమిత్ సేన్ గుప్తా 7వ వర్ధంతిని పురస్కరించుకుని విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ఈ సదస్సులో భాగంగా "పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు – పరిష్కార మార్గాలు" అన్న అంశంపై ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, "ఆంధ్రప్రదేశ్‌లో హెల్త్‌కేర్ సిస్టమ్ – ఎదుర్కొంటున్న సవాళ్లు – పరిష్కారాలు" అంశంపై ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రమణయ్య మాట్లాడతారని తెలిపారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎ.పూర్ణానంద్, సీనియర్ వైద్యులు డాక్టర్ సూరపనేని సుధాకర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి.సురేంద్ర, సీనియర్ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు, వేదిక ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు.

జగన్‌ను కలిసిన భవానీపురం ప్లాట్ల బాధితులు

ప్రజాశక్తి - ఉంగుటూరు : గన్నవరం విమానాశ్రయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం విజయవాడ భవానీపురం ప్లాట్ల కూల్చివేత బాధితులు కలిశారు. జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం అబ్దుల్ మజీద్ వద్ద స్థలాలను కొనుగోలు చేసి, ప్రభుత్వ ఫీజులు చెల్లించి అప్రూవల్ పొందామని తెలిపారు. బ్యాంకు రుణాలతో ఇళ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్న తమపై దౌర్జన్యం చేసి అన్యాయంగా తమ ఇళ్లు కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా తాము నిర్వాసితులుగా మారి రోడ్డుపై టెంట్లు వేసుకుని నివాసం ఉంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబర్ 3న సుప్రీంకోర్టు 42 ప్లాట్ల యజమానులపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఉత్తర్వులు జారీ చేసినా డిసెంబర్ 3న సొసైటీ వారు ఆరు జెసిబిలను తీసుకువచ్చి ఇళ్లను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నాలుగు గంటల సమయం ఇవ్వాలని, సామాన్లు తీసుకుంటామని వేడుకున్నా కనికరించలేదని పేర్కొన్నారు. పోలీసులు కూడా కనికరం చూపలేదని, పిల్లలకు పాలు, మంచినీరు కూడా ఇవ్వనివ్వలేదని, ఇళ్లను కూల్చి, సామాను రోడ్డుపై పడేశారని కన్నీటి పర్యంత మయ్యారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపుపాలన కొనసాగుతుందని, దీనిపై బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

జగన్మోహనరెడ్డితో మాట్లాడుతున్న బాధితులు

పోస్టాఫీసులో ఖాతాదారుల నిధుల గోల్‌మాల్‌పై చర్యలు

- బాధితులు, సిపిఎం నేతలు డిమాండ్
- ఉంగుటూరు పిఎస్, గుడివాడ హెడ్ పోస్టాఫీసు వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఉంగుటూరు, గుడివాడ : కృష్ణాజిల్లా మండల కేంద్రమైన ఉంగుటూరు పోస్టాఫీసులో లక్షలాది రూపాయల నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు శుక్రవారం ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ ఎదుట, గుడివాడ హెడ్ పోస్టాఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. పోస్ట్‌మాస్టర్ దేవేంద్ర రావు, పోస్ట్‌మాన్ శంకర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల ధర్నాకు సిపిఎం నేతలు మద్దతు తెలిపారు. ఉంగుటూరు పిఎస్ వద్ద ధర్నాలో బాధితులు మాట్లాడుతూ రికరింగ్ డిపాజిట్ ద్వారా సుమారు రూ.37 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ ద్వారా రూ.20 లక్షలు మొత్తం రూ.57 లక్షల వరకు నిధులు దుర్వినియోగం జరిగిందని, దీనికి ప్రధాన సూత్రదారి పోస్ట్‌మాస్టర్ దేవేంద్ర రావు అని ఆరోపించారు. ఇదంతా ఒక పథకం ప్రకారం పోస్ట్‌మాస్టర్ దేవేంద్ర రావు, పోస్ట్ మాన్ శంకర్ కలిసి చేసిన మోసమని ఆరోపించారు. ధర్నాకు మద్దతుగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.వి.లక్ష్మణస్వామి మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, బాధితులు మద్రాపు గౌరీ, మూడెళ్ల నాగమణి, శీలంకి విజయలక్ష్మి, మూడెళ్ల శివప్రసాద్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. 24 గంటల్లో శంకరును అదుపులోకి తీసుకుని విచారిస్తామని తెలిపారు. దీంతో బాధితులు ధర్నా విరమించారు.

గుడివాడలో ధర్నా నిర్వహిస్తున్న బాధితులు, చిత్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు టి.వి.లక్ష్మణస్వామి తదితరులు

గుడివాడ హెడ్ పోస్టాఫీసు వద్ద బాధితుల ధర్నా

ఉంగుటూరు పోస్టాఫీసు బాధితులు గుడివాడ హెడ్‌పోస్ట్ ఆఫీస్ వద్ద కూడా శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బాధితుల ఆందోళనకు సిపిఎం నాయకులు మద్దతుగా పాల్గొన్నారు. పదేళ్లుగా తాము పొదుపు చేసుకున్న డబ్బులు కాజేసిన పోస్ట్‌మాన్‌కు అధికార పార్టీ నాయకులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే బాధితుల పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పోస్టల్ ఇన్చార్జి ఎల్‌పివి పరశురాంకు బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పరశురాం మాట్లాడుతూ పోస్ట్‌మాన్‌ను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. బాధితులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆందోళనలో ఈ కారర్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.వి.లక్ష్మణస్వామి, ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి.రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం, ఐద్వా కార్యదర్శి పి.రజిని, రైతుసంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తగ్గిన ప్రమాదాలు, మరణాలు : కలెక్టర్, సిపి

ప్రజాశక్తి - విజయవాడ : గత ఏడాదితో పోలిస్తే ఎన్టీఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. విజయవాడ కలెక్టరేట్లో శుక్రవారం జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1343 ఉండగా, ఈ సంవత్సరంలో 918కు తగ్గిందని చెప్పారు. మరణాలలోనూ తగ్గుదల కనిపించిందని, 432 నుంచి 317కి తగ్గాయని తెలిపారు. సాయంత్రం 6 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మూడోవంతు ప్రమాదాలు, మరణాలు ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ రహదారిలో ఎన్‌హెచ్ 65పై 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రహదారులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) (మిగతా 2లో)

మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ సురేష్‌కుమార్, ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్

విజయవాడ : సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్‌ను శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను చైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు. ఐ అండ్ పిఆర్ డైరక్టర్ విశ్వనాథన్‌కు సిఆర్‌మీడియా కార్యాలయ సెక్రటరీ వి.మణిరాం, మేనేజర్ ఎం.భాస్కర నారాయణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్. శ్రీనివాస జీవన్ పాల్గొన్నారు.

మహానటి సావిత్రి జయంతి వేడుక

విజయవాడ : మహానటి సావిత్రి 90 వ జయంతివేడుక శుక్రవారం ఒక రోజు ముందే ప్రారంభించారు. ఈ సందరరేగా నిర్వహించిన సంగీత విభావరిలో ఔత్సాహిక గాయనీ గాయకులు రత్న కుమారి, విష్ణుప్రియ, శ్రీయ, చంద్రశేఖర్, నాయక్, పసుపులేటి శ్రీనివాస్, రాజ్ కిషోర్, జోసఫ్, శిరోమణి, సీతాదేవి, రాజు, శర్మ, గోవింద్, రాము తదితరులు వివిధ సినిమాల పాటలు పాడి ప్రేక్షకుల్ని అలరించారు. నిడుమోలు రామసత్యనారాయణ, వీరభద్రరావు, ప్రసూనా రామన్, ప్రభల శ్రీనివాస్ అతిథులుగా పాల్గొన్నారు. కె.డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. డా. పరుచూరి విజయలక్ష్మి పర్యవేక్షించారు. జి.ఎస్.మెలోడీస్ ట్రాక్స్ ఏర్పాటుచేశారు.

నేడు, రేపు కృష్ణవేణి సంగీత నిరాజనం

విజయవాడ : కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు (సంగీత నాటక అకాడమీ), రాష్ట్ర పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో 2025 ఎడిషన్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి.వెంకటేశన్ తెలిపారు. గుణదలలోని హోటల్ పార్క్ హయత్‌లో వెంకటేశన్, ఎపి స్టార్ హోటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామి మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

న్యాయ పోరాటం ద్వారానే సొసైటీకి 2.17 ఎకరాల స్థలం దక్కింది

శ్రీ లక్ష్మీ రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఐదు దశాబ్దాల నుంచి కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు తాము చేసిన న్యాయ పోరాటాల వల్ల తమ సొసైటీకి విజయం దక్కిందని విద్యాధరపురం జోజినగర్ కరెంట్ ఆఫీస్ రోడ్డులోని వివాదాస్పద 2.17 ఎకరాల భూమి వ్యవహారంపై శ్రీ లక్ష్మీ రామా కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధి మహదేవ్ హరి, సొసైటీ తరపు న్యాయవాది పి.గిరిప్రసాద్ తెలిపారు. భవానీపురంలోని ఓ ప్రైవేట్ హోటల్లో వారు శుక్రవారం మీడియాతో మాట్లాడిన వివరాల ప్రకారం...52 మంది సభ్యులతో కూడిన శ్రీ లక్ష్మీ రామా కోపరేటివ్ బిల్డింగ్స్ సొసైటీ లిమిటెడ్ నెం.జి. 2706 పేరుతో 1981లో రిజిస్టరైంది. 1981లో అబ్దుల్ మజీద్, అతని తండ్రి ఇస్మాయిల్ నుంచి 2.17 ఎకరాల స్థలం కొనుగోలు విషయంలో అగ్రిమెంటు జరిగింది. కొన్ని కారణాల వల్ల 1983లో సీలింగ్ పర్మిషన్ రాలేదు. 42 మంది ప్లాట్లదారుల ఈ ఏడాది సెప్టెంబర్ 2న సుప్రీంకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. అయితే 2025 అక్టోబర్ 31లోపు 42 మంది ప్లాట్లదారులు స్వచ్ఛందంగా ఆ స్థలాలను ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్లాట్లదారులు ఆ గడువును సద్వినియోగం చేసుకోకపోగా, మరోసారి 2025 నవంబర్ 4న సుప్రీంకోర్టును ఆశ్రయించి వెరీ స్పెషల్ కేసు కింద పిటిషన్ వేశారు. అయితే కోర్టు అత్యవసర కేసు కింద స్వీకరించింది గానీ స్టే ఇవ్వలేదు. ఈక్రమంలో కోర్టు ఉత్తర్వుల అనుసరించి డిసెంబరు 4న కోర్టు అమీనాలు, పోలీసుల సహాయంతో 42 మంది ప్లాట్లదారుల స్థలాలను స్వాధీనం తీసుకొని సొసైటీకి అప్పగించారు.

ఉర్దూ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ వన్‌టౌన్ సొరంగం సమీపంలోని నగర పాలక సంస్థ ఈద్గా ఉర్దూ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, పోటీల్లో

విజేతలకు సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ రచయిత వావిలాల రజనీకాంత్ శర్మ బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం మహ్మద్ హుస్సేన్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ నజీమా పాల్గొన్నారు. అనంతరం రజనీకాంత్ శర్మను నిర్వాహకులు సత్కరించారు.

నున్న పాఠశాలలో ఘనంగా పిటిఎం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మెగా పేరెంట్ టీచర్ మీట్ (పీటీఎం) 3.0 శుక్రవారం ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్నలోని ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు.

హెచ్‌ఎం సూరపనేని రవి ప్రసాద్, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ జి కుమార్, సభ్యులు, తల్లిదండ్రులు, దాతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎపి మండల విద్యాధికారుల సంఘం అధ్యక్షుడు. విజయవాడ రూరల్ ఎంఇఒ ఆదూరి వెంకటరత్నం, నున్న పీఏసీఎస్ చైర్మన్ కలకోటి శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం వజ్రాల భూపాల్ రెడ్డి తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నిర్వహించిన క్రీడా వస్తువులు, విద్యార్థులు సాధించిన ట్రోఫీలు, మెడల్స్ ప్రదర్శనను అతిథులు ముందుగా సందర్శించారు. ఫిజికల్ డైరెక్టర్లు టి శ్రీ లత, టి.విజయ వర్మ వీటిని ప్రదర్శించారు. విద్యార్థులు 'నో డ్రగ్స్ బ్రో', సెల్ఫ్ డిఫెన్స్‌పై కళా రూపాలను ప్రదర్శించారు. నున్న రూరల్ ఎస్ఐ విమల, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ వైభవ అధ్యక్షుడు చక్రవర్తి, మానసిక ఆరోగ్య సమన్వయకర్త డాక్టర్ బావిశెట్టి రమేష్, పంచాయతీ సభ్యురాలు ఎస్‌కె సైదాబి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

తగ్గిన ప్రమాదాలు, మరణాలు

తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సిపి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారిలో ద్విచక్ర వాహనదారులు 202 మంది ఉండగా, పాదచారులు 102 మంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, డిఆర్‌ఎస్‌సి సభ్య కార్యదర్శి, ఆర్ అండ్‌బి ఎస్‌ఈ జీవి భాస్కరరావు, డిపిఓ లావణ్య, డీఈవో సుబ్బారావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్, విహెచ్‌ఇడి ఎన్జీవో డైరెక్టర్ ఎం వాసు పాల్గొన్నారు.

కేరళ తరహా విద్యా విధానం అమలు చేయాలి

వసతి గహాల్లో సమస్యలు జఠిలంగా ఉన్నాయని, కాస్మోటిక్ ఛార్జీలు రాక, మెస్‌ఛార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంతో ప్రభుత్వ విద్య పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కుమార్ నాయక్, తిరువూరు పట్టణ కార్యదర్శి ప్రసాద్, గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ కార్యదర్శి కీర్తి, మాజీనాయకులు ఎం.నాగేంద్రప్రసాద్, బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేరు మార్పు

వి.యస్ జయప్రకాష్ , తండ్రి సుబ్బరాజు నివాసం : డోర్ నెం : 41-29-52, మసీదు వీధి, రాణిగారితోట, కృష్ణలంక, విజయవాడ -520013, ఎన్టీఆర్ జిల్లా , నివాసిని అయిన నేను తెలియజేయునది ఏమనగా నా యొక్క మైనరు కుమార్తె పేరును హారిక నుండి విరానా జయప్రకాష్ గా మార్పు చేయడం జరిగింది. కావున పేరును విరానా జయప్రకాష్ గా గుర్తించ గలరు అని మనవి.

మహారాజశ్రీ అనకాపల్లి 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I. A. No. 539/2024 in O. S. 382/2024

బిట్వీన్ : **దాసరి రాము** ...పిటిషనర్/వాది

అండ్ :

తలశిల వెంకటేశ్వరరావు మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

రెస్పాండెంట్ :-4

చింతపల్లి పుష్పలత

W/o ప్రసాద్, డోర్ నెంబర్. 3-4-26, అట్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణ జిల్లా.

పై నంబర్ గల పిటిషన్లో పిటిషనర్ రెస్పాండెంట్స్ పై పరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **తేదీ 09-12-2025** వాయిదా వేసివున్నారు. కావున ఆ రోజు **ఉదయం 10:30** నిముషాలకు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షంగా పై పిటిషన్ లో తీర్మానించుదురు.

(By order of the honourable court)

డి.మల్లేశ్వరావు అడ్వకేట్, అనకాపల్లి

అనకాపల్లి
తేది. 04-12-2025

మహారాజశ్రీ అనకాపల్లి 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O. S. 382/2024

బిట్వీన్ : **దాసరి రాము** ... వాది

అండ్ :

తలశిల వెంకటేశ్వరరావు మరియు ఇతరులు ... ప్రతివాదులు

ప్రతివాది:-4

చింతపల్లి పుష్పలత

W/o ప్రసాద్, డోర్ నెంబర్. 3-4-26, అట్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణ జిల్లా.

పై నంబర్ గల దావాలో వాది ప్రతివాదులు పై దావ పరిహారం కోరుతూ దావా దాఖలు చేసినందున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **తేదీ. 09-12-2025** వాయిదా వేసివున్నారు. కావున ఆ రోజు **ఉదయం 10:30** నిముషాలకు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షంగా పై దావాలో తీర్మానించుదురు.

(By order of the honourable court)

డి.మల్లేశ్వరావు అడ్వకేట్, అనకాపల్లి

అనకాపల్లి
తేది. 04-12-2025

Notice Under Order 5 Rule 1 & 5 Of C. P. C

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.253/2022

అరిగెల వెంకటరమణమ్మ వగైరాలు ...వాదులు

Vs

అరిగెల కోటేశ్వరరావు వగైరాలు ... ప్రతివాదులు

8వ ప్రతివాది:

నీలం లావణ్య భర్త త్రినాథ్ కుమార్

R/o డోర్ నెంబర్. 3-90, సాయి టవర్స్ రాజుల బజార్, విజయవాడ టౌన్, N.T.R. జిల్లా

పై నెంబర్ నా వాది మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:15-12-2025నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గానీ, పైకోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసు కొనగలరు. లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 15-12-2025 ఇట్లు

మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9032270354

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు** బ్రాంచి వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గౌరసాని రాజశేఖర్ రెడ్డి** తండ్రి: గౌరసాని భాస్కర్ రెడ్డి, వయస్సు:39 సం॥, నివాసం : ఇ.నెం. 3-66, పెద్దకొమిర-తోటమూల గ్రామం, గంపలగూడెం మండలం, యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు,అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలుఆస్తి:1: ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు సబ్ ॥డి॥, గంపలగూడెం మండలం, పెద్దకొమెర గ్రామపంచాయితీ, యిలాకా పెద్దకొమెర రెవిన్యూ గ్రామంలో నాకున్నటువంటి 1వ ప్రతి: ఆర్‌యస్ నెం. 78/2,దాఖలా ప్రతిఫలరహితముగా నీకు చెందచేయుచున్న 41ఎ నెంబరు గల ప్లాటుకు అయిన 800 చ॥గ॥ లకు సరైన 668.8 చ॥మీ॥. **డాక్యుమెంట్ నెం. 7967/2025** ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:**తూర్పు** :41బి నెంబరు గల ప్లాటు (115.1అడుగులు) **దక్షిణము**:33 అడుగుల వెడల్పు గల రోడ్డు (62.7అడుగులు),**పడమర**:39ఎ,39బినెంబర్లుగలప్లాట్లు(115.1అడుగులు), **ఉత్తరం** :ఈ ప్లాట్ తాలూకా ప్రహారీ గోడ (62.7అడుగులు)

షెడ్యూలుఆస్తి:2: ఎన్‌టిఆర్‌జిల్లా,తిరువూరుసబ్॥డి॥, గంపలగూడెం మండలం,పెద్దకొమెర గ్రామపంచాయితీ, యిలాకా పెద్దకొమెర రెవిన్యూ గ్రామంలో నాకున్నటువంటి 2వ ప్రతి: ఆర్‌యస్ నెం. 78/2, దాఖలా 41బి నెంబరు గల ప్లాటుకు అయిన 448చ॥గ॥ ప్రతిఫలరహితముగా నీకు చెందచేయుచున్న పడమర వైపున 200 చ॥గ॥ లకు సరియైన 167.2 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం.7967/2025** ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:**తూర్పు** :41బి నెంబరు గల ప్లాటు (100.10అడుగులు) **దక్షిణము** :33 అడుగుల వెడల్పు గల రోడ్డు (18అడుగులు),**పడమర**:41ఎ నెంబరుగల ప్లాటు(100.10అడుగులు), **ఉత్తరం** : ఈ ప్లాట్ తాలూకా ప్రహారీ గోడ (18అడుగులు)

పలివెల గణేష్‌బాబు, అడ్వకేట్
కొత్తగూడెం, సెల్ :9849246278

మహారాజశ్రీ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, విజయవాడ

I.A. NO. 244/2020 in I.A. No. 194/2020 in O.S. No. 334/2019

Between:

యలమంచలి బాల యుగంధర్ శివరామ తిరుమాల్, తరుపున పవర్ ఆఫ్ ఎటార్నీ - వాది

ఉన్నం సురేంద్రనాథ్

మరియు

యార్లగడ్డ రంగనాయకమ్మ మరియు ఇతరులు - ప్రతివాదులు

R-3: మచ్చా నాగేంద్రమ్మ, భర్త (లేటు) వెంకటప్పయ్య, నివాసం కాస్తాల అగ్రహారం గ్రామం, అచ్చంపేట మం., గుంటూరు జిల్లా.

R-5: మచ్చా రమ్య, తండ్రి: లేటు మచ్చా సాంబశివరావు, నివాసం డోర్ నెం. 4-85, కనుమూరు గ్రామం, పామర్రు మం., కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలోని పిటీషన్ నెం. 194/2020లో 3 మరియు 5వ రెస్పాండెంట్స్‌గా మిమ్మల్ని చేర్చుటకు గానూ మీ యొక్క అభ్యంతరములకుగానూ **సదరు పిటీషన్‌ను ది. 09-12-2025వ తేదీనకు వాయిదా వేసి యున్నారు.** కావున మీకు గల అభ్యంతరములను తెలుపుటకుగానూ మీ ఇరువురూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గానీ లేక న్యాయవాది ద్వారా గానీ **ది. 09-12-2025వ తేదిన ఉ॥ గం॥ 10-30 ని॥లకు హాజరు కావలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.** లేని యెడల సదరు పిటీషన్ మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది 09-12-2025

ఇట్లు

చోడిశెట్టి సురేష్ కుమార్,
చోడిశెట్టి శివనాగ కుమారి న్యాయవాదులు
మొగల్‌రాజపురం, విజయవాడ-10. ✆ 98668 41292

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనప జిల్లా జడ్జి వారి కోర్టులో

పటాన్ గఫార్ ఖాన్ ....అప్పిలెంటు

మరియు

షేక్ రహమతుల్లా (డైడ్) మరియు ఇతరులు .....రెస్పాండెంట్లు

To

R5) పటాన్ పర్వీన్

D/o రహమతుల్లా, W/o ఆయబ్ ఖాన్, వయస్సు 38 సంవత్సరాలు, ముస్లిం, R/o లాబ్బీపేట , మొగల్ రాజపురం, విజయవాడ.

పైతెలిపిన కేసులో మీకు అనేక పర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపియనన్నునూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తము ఆర్డర్ వేయగా తేదీ 15-12-2025కు వాయిదా వేయడమైనది కావున తేది15-12-2025న ఉదయం 10:30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ ఏజెంట్ ద్వారా గానీ పై కోర్టులో సంజాయిషీ చెప్పు కొనవలసినది లేనిచో కోర్టు వారు పై కేసు మీ పరోక్షమున తీర్మానించేదరని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

22ఎ భూముల సమస్య పరిష్కారానికి

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అవనిగడ్డ : 22 ఏ భూములు గలవారు తమ సమస్యల పరిష్కారం కోసం ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. అవనిగడ్డ రెవెన్యూ హాలులో శుక్రవారం జీవో నెంబర్30 ద్వారా ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా కలెక్టర్ బాలాజీ నివాసితులకు క్రమబద్ధీకరణ పట్టాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22 ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం కాగితాలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ముందుగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వాటిని క్రమ పద్ధతిలో పరిష్కారం చేస్తామని ప్రకటించారు. 40 ఏళ్లగా నివసిస్తున్న ఇంటి స్థలంపై ఎటువంటి హక్కు లేని పేదలను గుర్తించి, 40 మందికి హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు అందించి వారికి హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతితో బదిలీపై వెళుతున్న అవనిగడ్డ

పట్టాలు అందిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

తాసిల్దార్ కె. నాగమల్లేశ్వరరావు దంపతులను కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, ఎంపీడీవో ఎం. మరియా దేవి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మండలాధ్యక్షుల ఎంపికపై అభిప్రాయాల సేకరణ

ప్రజాశక్తి- మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవి శివారు జాతీయ రహదారిపై ఉన్న హెూటల్ ఎస్ విహార్‌లో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సాగుతుంది. సంస్థాగత ఎన్నికల ప్రక్రియను ఏపీ ఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, నియోజకవర్గ పరిశీలకు కనపర్తి శ్రీనివాస్ లు నిర్వహిస్తున్నారు. కోడూరు, మోపిదేవి, చల్లపల్లి, ఘంట సాల మండల పార్టీల నియామకానికి కొనసాగుతున్న ప్రక్రియ కొనసాగుతుంది. మండలాల వారీగా వ్యక్తిగతంగా అభిప్రాయాలు పరిశీలకులు సేకరిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఘంటసాల మండలం నుంచి టిడిపి నాయకులు రాగ అభిప్రాయాలు సేకరించారు. అలాగే చల్లపల్లి, కోడూరు మండలం నేతల నుండి అభిప్రాయాలను సేకరించారు. శనివారం నాగాయలంక మండలం అవనిగడ్డ మండలానికి సంబంధించి అభిప్రాయ సేకరించనున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటిసిలు, ప్రస్తుత అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

బండేకు మద్దతుగా భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల టిడిపి అధ్యక్షుల ఎన్నికకు కోడూరు మండలం నుంచి మోపిదేవికి టిడిపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావుకి మద్దతు గా కోడూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై మోపిదేవికి భారీ ర్యాలీగా వెళ్ళారు.

డ్రగ్స్ అమ్మకందారులపై ప్రత్యేక నిఘా : ఐజి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ డివిజన్ కార్యాల యం, పోలీస్ స్టేషన్లను ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం తనిఖీ నిర్వహించారు. అశోక్ కుమార్ తో పాటు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి డిఎస్పి విద్యాశ్రీ స్వాగతం పలకగా సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులచే గౌరవ వందనాన్ని ఐజి అశోక్ కుమార్ స్వీకరించారు. అనంతరం స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకుని నేరాలను నియంత్రించే విధంగా ఎలా పనిచేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఇంతకుముందు కంటే క్రైమ్ రేటు బాగా తగ్గిందని, డ్రగ్స్ అమ్మకం దారులు వినియోగదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయడంతో డ్రగ్స్ వినియోగం కూడా తగ్గిందని చెప్పారు. పాత రౌడీ షీటర్ల పై ప్రత్యేక దష్టి సారించి కౌన్సిలింగ్ మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-చల్లపల్లి : వ్యవసాయ రంగంలో యంత్రాలు ఉపయోగించడం వల్ల వ్యవసాయ కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని, వ్యవసాయ కార్మికులకు కూలీలకు జీవనోపాధి కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం 216 ఏ జాతీయ రహదారిపై లంకపల్లి, దాలిపర్రు గ్రామాలకు చెందిన రైతులు యంత్రాలతో కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యాన్ని ఆరబోస్తున్న కూలీల తో మాట్లాడి కార్మికుల ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన ప్రతి సారి వ్యవసాయ కార్మికులు పనులు లేక పస్తులు ఉంటున్నారని తెలిపారు. వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు వ్యవసాయ రంగంలో

కూలీలతో మాట్లాడుతున్న మహమ్మద్ కరీముల్లా

యంత్రాల ఉపయోగము వలన కూలి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులపై ఆధారపడి జీవించే కార్మికులు పని లేకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. విద్య,వైద్యం ఖర్చులు భారంగా మారాయని, నిత్యవసరుకులు ధరలు కూరగాయల రేట్లు పెరగటంతో కొనలేకపోతు న్నారన్నారు. కావున వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కల్పించాలని, పనిలేని సమయాలలో జీవన భతి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం పశువుల ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-ఘంటసాల : నాలుగు రోజులుగా మూత్రం పోయలేక మృత్యువుతో పోరాడు తున్న ఒక రెండు నెలల కోడెదూడకు శ్రీకాకుళం పశువుల ఆసుపత్రి వైద్యులు పునర్జన్మ ప్రసాదిం చారు. డాక్టర్ దేవిన హరీష్ సుమారు రెండు గంటల పాటు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ఆ మూగజీవి ప్రాణాలను కాపా డారు. తాడేపల్లి గ్రామానికి చెందిన నాదెళ్ల వెంకటేశ్వర్లుకి చెందిన రెండు నెలల కోడెదూడ

గత నాలుగు రోజులుగా అబ్స్ట్రక్టివ్ యూరోలి థియాసిస్ మరియు అనురియా కారణంగా మూత్రం పోయలేక తీవ్రమైన బాధను అనుభవిస్తోంది. దూడ పరిస్థితి విషమించడంతో యజమాని దానిని శుక్రవారం శ్రీకాకుళం పశువుల ఆసుపత్రికి తీసుకువచ్చారు. పశువు పరిస్థితిని గమనించిన డాక్టర్ దేవిన హరీష్ వెంటనే స్పందించి దూడ ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా సుమారు రెండు గంటల పాటు శ్రమించి ట్యూబ్ సిస్టోటమీ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఫోలీస్ కాథెటర్ అనే ప్రత్యేకమైన ట్యూబ్‌ను అమర్చి నిలిచిపోయిన మూత్రాన్ని బయటకు తీశారు. డాక్టర్ హరీష్ నైపు ణ్యంతో ఆపరేషన్ విజయవంతమైంది.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం, సామాజికు దురాచారమని ఆకునూరు సర్పంచ్ గోలి వసంతకుమార్ అన్నారు. మెగా పేరెంట్స్ డే, బాల్ వివాహ్ ముక్త భారత్ పురస్కరిం చుకుని వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని బాల్యవివాహాల వల్ల అనర్థాలపై అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎస్.సరళకుమారి, ప్రిన్సిపాల్ విఎస్సి రామలక్ష్మి, వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సీహెచ్ ఉషారాణి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ పీవో ప్రశాంతి, పాఠశాల హెచ్ఎం సాగర్, అంగన్వాడీ సూపర్వైజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎడి నజీరునస కోరారు. మండలంలోని వేమవరం అంగన్వాడీ కేంద్రం వద్ద బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విద్యార్థులచే చేయించారు. బాల్య వివాహాల కారణంగా జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మినుము సాగులో మెళకువలు పాటించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : మినుము సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడి సాధ్యమని జిల్లా పంటల కేంద్రం ఏడిఏ శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో మచిలీపట్నం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మినుము పంట సాగులో చేపట్టాల్సిన జాగ్రత్తలు, మందుల పిచికారీపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన మేరకే పురుగు మందులు వాడాలని, మోతాదు మించకూడదని హితవు పలికారు.అనంతరం డిడిఏ కె. జ్యోతి రమణి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, ఆ పత్రం ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. కేవలం రసాయన ఎరువులపైనే ఆధారపడకుండా, సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష, చిన్న వ్యవసాయ కేంద్రం అధికారులు పద్మజ, వి.ఏ.ఏ చక్రవర్తి మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

విఆర్ఎకు నివాళి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండలం గోపవరపు గూడెం విఆర్ఏ కందుల సుబ్బారావు (బొంబాయి) (60) శుక్రవారం తెల్లవారు జామున మరణించారు. సుబ్బారావు మృతదేహానికి గన్నవరం తహసీల్దార్ కెవి శివయ్య, డిప్యూటీ తహసీల్దార్ భవాని, కార్యాలయ సిబ్బంది, విఆర్ఏ సంఘం నాయకులు బొడ్డు వెంకటరత్నం, యు పూర్ణచంద్రరావు, జి రామకృష్ణ, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివయ్య మాట్లాడుతూ సుబ్బారావు గత 30 సంవత్సరాల నుండి విఆర్ఏ గా అంకిత భావంతో పని చేసి గ్రామ ప్రజలు, రైతుల మన్ననలు పొందారన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. స్థానిక పడమర వీధికి చెందిన నాడుపల్లి సీతా నాగలక్ష్మి శుక్రవారం మృతిచెందగా వాసవి క్లబ్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో మృతురాలి సోదరుడు త్రినాధ స్వామినేత్ర దానం చేసేందుకు అంగీకరించారు. ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందిన టెక్నీషియన్లు వచ్చి రెండు నేత్రాల నుంచి కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు గోళ్ళ ద్రోణ పూర్ణచంద్రరావు, నంబూరు సుబ్రహ్మణ్యం గుప్తాలు ఉన్నారు.

దోకిపర్రులో ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని దోకిపర్రు మహాక్షేత్రంలో ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విశేష కళ్యాణం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధా రెడ్డి దంపతుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుధారెడ్డితో పాటు కొమ్మారెడ్డి బాపురెడ్డి, విజయభాస్క రమ్మ, పీ నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు పీటల మీద కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. కన్నుల పండువగా జరిగిన ఈ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఆలయం అభివద్ధిలో భాగంగా ఆలయ మాడ వీధుల్లో విశేష మండపాలను ఆలయ ధర్మకర్త సుధా రెడ్డి ప్రారంభించారు. ఈ నెల రెండో తేదీ నుంచి జరుగుతున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి ఏకాంత సేవతో ముగిసాయి. సాయంత్రం దోపు ఉత్సవం, ధ్వజావరోహణం, పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షిణాలు, విశేష ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి.

నేడు, రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్ల, నడుము, దంత, గుండె, హెూమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పోరేట్, మల్టీ స్పెషాలటీ హాస్పటల్స్ లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

మోపిదేవి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవి తాసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఉయ్యూరు ఆర్డిఓ షారోన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు సెక్షన్ల రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డు రూమ్లో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరినాథ్ బాబు తో పాటు డిప్యూటీ తాసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ , కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి

• అడ్వకేట్ అసోసియేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ నిరంతరం పని చేస్తోందని సంస్థ వ్యవస్థాపకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ తెలిపారు. ఈ ఏడాది 7వ నేషనల్ సమ్మిట్‌ను ఈ నెల 6న విజయవాడలోని సంయుక్త వేదికలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్లోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు న్యాయం చేయడం సంస్థ ప్రధాన లక్ష్యమని, కోర్టుల్లో వారి తరపున కేసులు వేసి బాధితులకు న్యాయ సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది 7వ నేషనల్ సమ్మిట్‌ను విజయవాడలోని సంయుక్త వేదికలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి, డీజీపీ హరీష్ కుమార్‌గుప్తా సహా తదితర ఉన్నతాధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ క్రిష్టి, ఢిల్లీ స్టేట్ ప్రెసిడెంట్ రాహుల్ సౌధన్, ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

విజయవాడ : కానూరు వారిజనవాడలోని ఆర్‌సిఎం చర్చి ప్రాంగణంలో నవజీవన్ బాల భవన్, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. బిపి, డయాబెటిస్, గుండెకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేయటం, జనరల్, ఆప్తమాలజి, ఆర్థో, డెంటల్, వైద్య సేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు అందించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ జనరల్ వైద్యులు డాక్టర్ మనస్వి, డాక్టర్ తరుణ్, డాక్టర్ ప్రత్యూష, చర్మ వైద్యులు డాక్టర్ తేజశ్రీ, డెంటల్ డాక్టర్ శరత్, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్, జ్యోతి చంద్రిక, దేవమణి, పాల్గొన్నారు

బాధితులకు అండగా ఉంటాం : వైసిపి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యాధరపురం జోజి నగర్ కరెంట్ ఆఫీస్ రోడ్డులోని 42 ప్లాట్ల బాధిత కుటుంబాలను వైసిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలను వైసిపి నాయకులు వెల్లంపల్లి శ్రీనివాస్రావు, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్‌తో పాటు మేయర్ రాయన భాగ్యలక్ష్మి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిశారు. బాధితులకు అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందంటానికి పోలీసులు, అధికారుల దౌర్జన్యాలే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. మరోవైపు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గన్నవరం ఎయిర్‌పోర్టులో 42 ప్లాట్లలోని బాధితులు కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ క్రమంలోనే తమ పార్టీ నేతలు బాధిత కుటుంబాలను కలిసి మద్దతు తెలిపి భరోసాగా ఉంటారని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు .

కష్టపడి చదివితే విజయం సులభం

మెగా పిటిఎంలో పలువురు వక్తలు

మైలవరం : జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో మెగా పిటిఎం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. చదువే బలమైన ఆయుధమని, లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మైలవరం మండలంలోని చంద్రగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పిటిఎంలో చంద్రగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు మార్ల వెంకట రోశాలు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. **చందర్లపాడు :** చందర్లపాడులోని వాసిరెడ్డి కోటయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం యన్.శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, పాల్గొన్నారు. **వత్సవాయి :** వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా పిటిఎంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల పురోగతిపై పలు సూచనలు చేశారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో నిర్వహించిన పిటిఎంలో టిడిపి మండల అధ్యక్షులు జానలపాటి వేణుగోపాలరెడ్డి, నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **విజయవాడ సిటీ :** విజయవాడ 50వ డివిజన్లోని మహంతిపురం మరుపిళ్ళచిట్టి ఎలిమెంటరీ పాఠశాల, కస్తూరి సీతారామయ్య ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహించిన మెగా పిటిఎంలో డివిజన్ కార్పొరేటర్ బి సత్యబాబు పాల్గొని మాట్లాడారు. విద్యను ఇష్టపూర్వకంగా అభ్యసించే విధానం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం జగన్ మోహన్ రావు, పి.స్వర్ణలత, పాల్గొన్నారు. విజయవాడ భవానీపురం హెచ్‌బి కాలనీలో ఉన్న మోహన్లాల్ చంద్ర బాగా సాబు మెమోరియల్ ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన పేరెంట్స్ మీట్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పాల్గొన్నారు. స్కూలు పిల్లలకు ఆట వస్తువులు, బొమ్మలు అందజేశారు. పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్లోని మట్టా లాజరస్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో నూర్బాష /దుదేకుల కార్పొరేషన్ చైర్మన్ కే నాగుల్ మీరా, డివిజన్ కార్పొరేటర్ బొల్లా విజయ్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. **తిరువూరు :** ఏ.కొండూరు మండల కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పిటిఎంలో సొసైటీ మాజీ చైర్మన్ వై.చంద్ర శేఖరరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎం.రాంప్రదీప్ సౌజన్యంతో విద్యార్థులకు జి.కె పుస్తకాలు పంపిణీ చేశారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన పిటిఎంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. పిల్లల ప్రగతి నివేదికలపై ముఖాముఖీగా చర్చించారు. విద్యార్థినుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఎగ్జిబిషన్లు, తరగతి గదులను సందర్శించారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిటిఎంలో కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేటలోని చిల్లకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిటిఎంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, 20 సూత్రాల చైర్మన్ ఎల్ దినకర్, ఆర్డీవో బాలకష్ణ, మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు పాల్గొన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ముఖ్యమైన వేదికని అన్నారు. జగ్గయ్యపేట మండలంలోని గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పిటిఎంలో తహశీల్దార్ మనోహర్, మండల అభివృద్ధి అధికారి జి నితిన్ పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెంలో జిల్లా ఉన్నత పాఠశాల (గర్ల్స్ హై స్కూల్)లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు, 15వ వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు, పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల్లో నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్యలోనే నిర్మించబడుతుందని తెలిపారు.

జగ్గయ్యపేటలో గండ్రాయిలోని పాఠశాలలో..

భవానీపురంలో విద్యార్థులకు బహుమతుల అందిస్తున్న రాకేష్

49వ డివిజన్‌లో విద్యార్థులతో భోజనం చేస్తున్న నాగుల్‌మీరా

ఇబ్రహీంపట్నంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

సిఐటియు మహాసభను విజయవంతం చేయాలి

విజయవాడ : సిఐటియు అఖిల భారత 18వ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశ్వరావు పిలుపునిచ్చారు. మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో గుణదల బిల్డింగ్ వర్కర్స్ కార్మికుల అడ్డా వద్ద శుక్రవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ విశాఖపట్నంలో మొదటిసారిగా జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో యావత్తు కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇటీవల కాలంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని, సంక్షేమ బోర్డును వెంటనే పున:రుద్ధరించాలని, గృహ నిర్మాణాలు జరిగే విధంగా ఉపాధి హామీలు కల్పించాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి విబి రాజు మాట్లాడుతూ..కార్మికుల హక్కుల కోసం సిఐటియు

నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుణదల కమిటీ అధ్యక్షుడు పాండురంగారావు, కార్యదర్శి రాజేష్, కోశాధికారి రాజు, కమిటీ సభ్యులు రామకృష్ణ, రాము, అశోక్, రాఘవ, రాజు, వీరయ్య, కార్మికులు పాల్గొన్నారు

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం నగరంలోని ఎపి ఎన్‌జిఒ హెూమ్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కల్లేపల్లి మధుసూదన్ రాజు, ప్రధాన కార్యదర్శి శవల్లూరి వెంకటరమణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను జేఏసీ చైర్మన్ ఎ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ కొత్తగా ఎన్నుకోబడిన వారిని అభినందించారు. నూతన అధ్యక్షులు మధుసూదన్ రాజు మాట్లాడుతూ పెన్షనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కొండారెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని కృష్ణలంక 22వ డివిజన్ కార్పొరేటర్ తాడిపర్తి కొండారెడ్డి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయిన తొమ్మిది మంది జాబితాను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది. ఆ జాబితాలో ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి ముగ్గురిని తీసుకోగా, వారిలో తాటిపర్తి కొండారెడ్డి ఒకరు. స్థానిక 22వ డివిజన్ కార్పొరేటర్‌గా, నియోజకవర్గం స్థాయిలో జరిగే వైసిపి పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు డివిజన్‌లో విజయవంతం చేయడంలో చురుగా ఉండటంతో కొండారెడ్డిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ శ్రేణులు తెలుపుతున్నాయి. తనను సంయుక్త కార్యదర్శిగా నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కొండారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.

8 నుంచి ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఉత్తమ సర్వీస్, యాజమాన్య అనుభవాన్ని అందించాలని ఇసుజు నిబద్ధతను పునరుద్ఘాటించాలనే నిరంతర ప్రయత్నంలో ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్, ఎస్‌యూవిల కోసం 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను నిర్వహించనుందని సంస్థ హెడ్ కుమార్.కె తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సీజన్‌లో సమస్యారహితమైన డ్రైవింగ్ అనుభవం కోసం వినియోగదారులకు ప్రస్తుత ప్రయోజనాలు, నివారణాత్మక నిర్వహణ పరీక్షలు అందించడం ఈ సర్వీస్ క్యాంప్ లక్ష్యమని తెలిపారు. ఈ వింటర్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్ లెట్స్‌లో డిసెంబర్ 8 నుండి 13 వరకు నిర్వహించబడుతుందన్నారు.

7న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే పేరెన్నికగన్న ప్రముఖ నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ ఈనెల ఏడో తేదీ ఆదివారం మచిలీపట్నంలో జరిగే వైద్య శిబిరంలో పాల్గొని సేవలందిస్తారని నిర్వహణ కమిటీ కన్వీనర్ పామర్తి నాగయ్య తెలిపారు. మచిలీపట్నం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి వచ్చే మొదటి ఆదివారం నిర్వహించే వైద్య శిబిరంలో ఉదయం 6 గంటల నుండి బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం సమస్యలున్న వారికి పరీక్షించి 200 రూపాయలకే రెండు నెలల కు సరిపడా మందులు ఇస్తారని తెలిపారు. వివిధ రోగాల ఉపశమనం నిమిత్తం వైద్యులకు చూపించుకోవడానికి వచ్చే వారు ఒక రోజు ముందుగా షుగర్, బిపి పరీక్ష చేయించుకొని రిపోర్ట్ తీసికొని రావాలని సూచించారు. సమాచారం కొరకు 9493807690, 9194940 52567 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

8న కెయులో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణావిశ్వ విద్యాలయంలో పిజి కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థుల కోసం ఈ నెల 8 వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తు న్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. ఎల్ సుశీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిజి కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కానీ వారు, అర్హత సాధించని వారు కూడా అర్హులేనని తెలిపారు. కృష్ణా విశ్వవిద్యా లయం ప్రాంగణంలో తమ సర్టిఫికెట్లతో 8 వ తేదీన అభ్యర్థులు స్వయంగా రిపోర్ట్ చేయవచ్చని అన్నారు.

మాట్లాడుతున్న డి. సుధారాణి

చిరుధాన్యాల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వారి ఆధ్వర్యంలో అవనిగడ్డ శివారు చెరువు గ్రామంలో మహిళలకు చిరుధాన్యాలు, పప్పు ధాన్యాల తో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ డి. సుధారాణి మాట్లాడుతూ చిరుధాన్యాల ఉపయోగాల గురించి వివరించి ఈ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు వినియోగించుకొని నైపుణ్యం సాధించి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి మాట్లాడుతూ చిరుధాన్యాలు, ధాన్యాలు, పప్పు ధాన్యాలలో లభించే పోషకాలను ఆరోగ్య ప్రయోజనాలను వివరించి వాటి తయారీని వివరించి తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కెసిపిలో చెరుకు క్రషింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేసీపీ చక్కెర కర్మాగారంలో 2024-2025 సీజన్కు చెరుకు క్రషింగ్ యూనిట్ హెడ్ వై. సీతారామదాస్ గురువారం రాత్రి ప్రారంభించారు. కర్మాగారంలో యంత్రాలకు శాస్త్రోక్తంగా పూజలు చేసి స్విచ్ ఆన్చేసి క్రషింగ్ ప్రారంభించారు. ఈసందరరేగా మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో 3.20 లక్షల టన్నుల చెరుకు గానుగా ఆడనున్నామన్నారు. కేసీపీ సంస్థ స్థాపించి నాటి నుండి జిల్లాతో పాటు పొరుగు జిల్లాల చెరుకు రైతుల సంక్షేమం, అభివ ద్ధికి తోడ్పడిందన్నారు. సంస్థద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి పరోక్షంగా ఎందరికో ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. చెరుకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకుసాగు పెంచేందుకు పలు రాయితీలు, ప్రోత్సాహకాలు యాజమాన్యం కల్పించిన పరిస్థితుల్లో

చెరుకు క్రషింగ్ ప్రారంభిస్తున్న యూనిట్ హెడ్ సీతారామదాస్

రాబోవు సీజన్కు ఎక్కువ విస్తీర్ణంలో చెరుకు సాగుచేసి కార్మగార అభివృద్ధికి రైతులు సహకరించాలని విజ్ఞపిబిచేశారు. రైతు నాయకులు ఎస్వి కృష్ణారావు, వి. రత్నగిరిరావు, చాగంటి తిమ్మారెడ్డి, శివరామ్, మోహన్రెడ్డి, కేన్ జీఎం పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

- జాబ్‌మేళాలో ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : విద్యార్థులు విద్యతోపాటు నైపుణ్యతను పెంపొందించుకోవాలని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజనీరింగ్ అండ్ సీడ్స్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా లో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కళాశాల ప్రెసిడెంట్ పివి రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఉపాధి అవకాశాలు పొందే విధంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 11 కంపెనీ లకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ జాబ్ మేళా లో డిగ్రీ, డిప్లొమా, బి టెక్ విద్యార్థులు 370 మంది పాల్గొన్నారు. వీరిలో 143 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని, త్వరలో వీరికి ఉద్యోగాలు కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీడ్స్ ఆర్గనైజర్ వేణు, ప్రిన్సిపాల్ టి రవికుమార్, జాబ్ మేళా కోఆర్డినేటర్ డాక్టర్ జె ఉదయ భాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయక విజయగాథలు రూపొందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వివిధ ప్రభుత్వ రాయితీలు వినియోగించుకుని విజయవం తమైన వారి స్ఫూర్తిదాయక విజయగాథలు తయారు చేసి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలోని స్ఫూర్తిదాయక విజయగాథల తయారీపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ రాయితీలు, బ్యాంకు రుణాలను పొంది విజయవంతమైన వ్యక్తులు లేదా ప్రాజెక్టుల కథలు, వ్యవసాయం (పాడి పరిశ్రమ, ప్రకతి సేద్యం), ప్రభుత్వ సేవలు వంటి విజయం సాధించిన గాథలను తయారు చేసి 'కష్ణాస్ఫూర్తి' పేరుతో ప్రతిరోజు వాటిని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని సూచిస్తూ, అవి ఇతరులకు స్ఫూర్తినిస్తాయని ఆ దిశగా కషి చేయాలన్నారు. వారు ఆయా రంగంలో విజయవంతం అవ్వడానికి సహకరించిన అంశాలను వివరిస్తూ, ఇతరులు కూడా అదే స్ఫూర్తితో ఎదగవచ్చని, అందుకు ప్రభుత్వ పరంగా అందించే సహకారాన్ని, వనరులను తెలియపరుస్తూ ఆసక్తి గలవారు సంప్రదించవలసిన సంప్రదింపు వివరాలను ఆ కథలో పొందుపరచాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన శాఖల అధికారులు చిన్న నరసింహులు, అయ్యా నాగరాజా, జె జ్యోతి, డ్వామా, డిఆర్డిఏ పీడీలు ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి ఉయ్యూరు : పింఛనుదారులు వార్షిక ధృవీకరణ పత్రాలు నిర్ణీత గడువు లోపు సమర్పించాలని ఉ య్యూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఆకూరి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేర 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28వ తేదీలోపు మాత్రమే సమర్పించాలని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు

కెయులో అలరించిన కృష్ణాతరంగ్ యువజనోత్సవాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కృష్ణాతరంగ్ యువజనోత్సవాలు శుక్రవారం రెండవ రోజుకు చేరాయి. జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక, సంప్రదాయ నత్యాలు ఆకట్టుకున్నాయి. గిరిజన నృత్యాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమాలు ఆహ్లాదాన్ని పంచాయి. ఉమ్మడి కష్ణాజిల్లా నుండి నలందా, పి బి సిద్దార్థ, శ్రీ దుర్గా మల్లీశ్వరి మహిళా కళాశాల, మేరీ స్టెల్లా, ఆదిత్యా మహిళా కళాశాల, ఎ ఎన్ ఆర్ కళాశాల వీటితో పాటు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విచ్చేసి నృత్య ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. వీటితోపాటు కర్ణాటక, హిందుస్తానీ, వెస్ట్రన్ సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిత్రకళలు,రంగోలి, కోల ాటం పోటీలు జరిగాయి. విద్యార్థిని, విద్యార్థుల కేరింతలు, కోలాహలంతో కె యూ ప్రాంగణంలో పండుగ వాతా వరణం అలముకుంది. ఉపకులపతి ఆచార్య కె రాంజీ, అధ్యాపకులు, అధ్యాపకకేతర సిబ్బంది కార్యక్రమాలను వీక్షించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం నిడుమోలు పిహెచ్‌సి పరిధిలో నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి యుగంధర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దళితవాడలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, దోమల ద్వారా వ్యాపించే వైరల్ ఫీవర్స్ గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. మురికి గుంటలలో దోమల నిర్మూలనకు మందు చల్లాలన్నారు. అలాగే తాజాగా ప్రబలుతున్న స్క్రబ్ టైఫస్ వ్యాధులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో కెవిఎస్ శంకర్రావు, ఏఎన్ఎం బివి నాగమణి, ఆశా వర్కర్ ఎం సలోమి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు బిఫార్మసీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జాతీయ సదస్సులో గుడ్లవ ల్లేరు బీ ఫార్మసీ విద్యా ర్థినులు ప్రతిభా కనపరచి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు శుక్రవారం తెలిపారు. విజయవాడలోని కేవీఎస్సార్ సిద్ధార్థ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఈనెల 3, 4వతేదీల్లో డీబీటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సులో వి.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, గుడ్లవల్లేరు బి. ఫార్మసీ విద్యార్థినులు బహుమతులు సాధించడం కళాశాలకు గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇ-పోస్టర్ ప్రదర్శన విభాగంలో "మందార రోసా-సినెన్సిని ఉపయోగించి హెర్బల్ లిప్‌స్టిక్ సూత్రీకరణ, మూల్యాంకనం." అనే అంశంపై ప్రదర్శన చేసిన ఎన్. కావ్య వర్షిత మొదటి బహుమతి సాధించగా, "ట్రాన్స్ఫర్మింగ్ ప్రెసిషన్ మెడిసిన్: హెల్త్ రికార్డ్స్, జెనోమిక్, ఇమ్యునాలజీ అంతటా ఎఐ ఇంటిగ్రేషన్ ప్రభావం" అనే అంశంపై మౌఖిక, డి. సంకీర్తన తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉషారామలో నూతన సాంకేతికతలపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఇన్ఫోసిస్ స్ప్రింగ్బోర్డ్ వీల్స్ ఆన్ ల్యాబ్ మొబైల్ బస్సు ద్వారా శుక్రవారం ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ, రోబో టిక్స్ వంటి నూతన సాంకేతికతలపై ఆచరణాత్మక శిక్షణా కార్యక్రమం బి.టెక్ డిప్లొమా విభాగాలకు చెందిన విద్యార్థులకు నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు వివిధ ఇంటరాక్టివ్ ప్రాజెక్టులపై అవగాహనా కలిగించే ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. ఇన్ఫోసిస్ వారు నిర్వహించిన ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు పరిశ్రమలో అవసరమయ్యే సాంకేతిక నైపుణ్యాలను అందించడానికి, వారిలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుందన్నారు. ఇన్ఫోసిస్ ట్రైనింగ్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డిఎడ్ మూడో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : డిసెంబర్ 10 నుంచి ఏపీ టెట్-2025 పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిఎడ్ మూడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పీ. వి. జే. రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన కొత్త తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. 2024-26 బ్యాచ్ రెగ్యులర్ విద్యార్థులు, 2022-24 మరియు 2023-25 బ్యాచ్లకు చెందిన ఫెయిల్ అభ్యర్థుల కోసం డిసెంబర్ 15 నుంచి 20 వరకు పరీక్షల షెడ్యూల్ విడుదలైందన్నారు. అయితే, ఏపీ టెట్-2025 నిర్వహణను దృష్టిలో ఉంచుకొని డిఈఐ.ఎడ్ పరీక్షలను తాత్కా లికంగా వాయిదా వేసినట్లు డిఈఓ తెలిపారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు ఈ మార్పును గమనించాలన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కోసూరు విజయశ్రీ సన్ ఫ్లవర్ హైస్కూలులో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంను శుక్రవారం ప్రారంభించారు. శంకరనేత్రాలయ, ఎంఈఎస్‌యు-పుట్టపర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని 8వ తారీఖు వరకు నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఈ శిబిరాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, సన్ ఫ్లవర్ విద్యాసంస్థల చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కంటి పరీక్షల శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-మైలవరం : చాట్ల విజయలక్ష్మి జన్మదినం సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వెనుక స్వర పాలిక్ క్లినిక్‌లో స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మైలవరం, రెడ్డిగూడెం, జి కొండూరు, ఏ కొండూరు మండలాలకు చెందిన రోగులు ఈ శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు పొందారు. మొత్తం 200 మందికి పైగానే రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ సిహెచ్ రత్నకాంత్, డాక్టర్ బి రోషిని, డాక్టర్ వి.వెంకట్, డాక్టర్ డి గౌతమి, డాక్టర్ ఎస్ వి కృష్ణ చైతన్య, డాక్టర్ ప్రతాప్ వైద్య సేవలు అందించారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ మండల అధికారిణి మండలంలోని రామన్నపాలెం గ్రామంలో రైతులకు నేల ఆరోగ్యం ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, భూమిలో పోషకాల లభ్యత ఆధారంగా ఎరువులు వినియోగించాలని ఆమె వ్యవసాయ సూచించారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేశారు.

18న ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ మైలవరం యూనిట్ ఎన్నికలు

ప్రజాశక్తి-మైలవరం : ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ మైలవరం తాలూకా యూనిట్‌కు ఈ నెల 18న ఎన్నికలు నిర్వహిస్తున్నామని, 10న నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఎన్నికల అధికారి యం. రాజుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి ఎన్జీజీఓస్ అసోసియేషన్ మైలవరం తాలూకాకు ఎన్నికలకు సంబంధించి ఈ నెల 6న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. డిసెంబర్ 10న మైలవరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. తాలూకా యూనిట్‌కు సంబంధించి ఒక అధ్యక్షుడు, ఒక సహాధ్యక్షులు, ఒక కార్యదర్శి, ఒక కోశాధికారి, మూడు ఉపాధ్యక్షులు, మూడు సంయుక్త కార్యదర్శిలు, ఒక మహిళ సంయుక్త కార్యదర్శి కలిపి మొత్తం 11 పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా కంచికచర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు కె శివారెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షుడు జి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : స్థానిక గీతాంజలి హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. పాఠశాలలో గత కొంత కాలంగా శాస్త్రీయ నాట్యంతోపాటు విద్యార్థినులకు నాట్యంలో శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా కూచిపూడి నాట్యంపై 27 మంది విద్యార్థులు ఆసక్తిని కనబరిచారు. దీంతో శుక్రవారం గజ్జపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

445 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం శివపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసి లోపాలు ఉన్నవారికి ఉచితంగా కళ్ళ జోళ్లు అందజేశారు. శుక్లాలు ఉన్న వారికి ఆపరేషన్ నిమిత్తం విజయవాడకు రిఫర్ చేశారు. సాధారణ జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 445 మంది రోగులు వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెరుకూరి జనార్దన్, చెరుకూరు వెంకటరమణ, చెరుకూరి బ్రహ్మయ్య, ఏలూరి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరకు సుబాబుల్ కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి- నందిగామ : సుబాబులు ధర రూ.6500లకు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పివి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో సుమారుగా 50 వేల ఎకరాల్లో సుబాబుల పంట సాగువుతుందని తెలిపారు. సుబాబులు టన్ను రూ.6,500 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. గత వారం రోజులుగా పేపర్ కంపెనీలు, వ్యాపారస్తులు కుమ్మక్కై, రూ.5800కు ధర తగ్గించి రైతులకు నష్టం చేకూర్చుతున్నారని తెలిపారు. సుబాబుల్ కొనుగోళ్లపై రైతు సంఘ ప్రతినిధులు, వ్యాపారస్తులు, పేపర్ కంపెనీ ప్రతినిధులు, మార్కెటింగ్ అధికారులుతో రివ్యూ మీటింగు ఏర్పాటు చేసి సుబాబులు టన్ను ధర రూ.6,500 ఉండే విధంగా అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కమతం పుల్లారావు ,చనుమోలు సైదులు, వేల్పుల ఏసోబు ,సయ్యద్ ఖాసిం, సిఐటియు నాయకులు కె. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పథకాలను వినియోగించుకోని మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లోని మహిళలకు ఇబ్రహీంపట్నంలోని వెలుగు కార్యాలయంలో బిజినెస్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రొవైడర్స్‌పై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ శకుంతల, డిఆర్‌డిపిడి నాంచారయ్య, డిఐసిఐ పిఓ రవికుమార్, ఎఫ్ఐఈఓ రఘునాథ్ బాబు, ఐ ఎల్ ఇ శివ నారాయణ, రిటైర్డ్ ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ ఏ బాలాజీ మరియు ఎపిఎం లు ఎఎల్ ఈఎపి రిజనల్ మేనేజర్ సునీత పాల్గొని మాట్లాడారు. బిడిఎస్ సర్వీస్ ప్రొవైడర్లు వ్యాపార రంగాన్ని బలోపేతం చేయడంలో సహాయ పడుతుందని తెలిపారు.

రేషన్ షాపు తనిఖీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ పరిధిలోని రేషన్ షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన 500 కిలోల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్టాక్ లిస్టులో ఉన్న పంచదార 50 కేజీలు తక్కువగా ఉండటంతో కేసు నమోదు చేశారు. స్థానిక మయూరి థియేటర్ రోడ్డు సమీపంలో జయ సిద్ధార్థ స్కూలు వద్ద గల షాపు నెంబర్ 4లో అధికంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని నందిగామ తహశీల్దార్ సురేష్ తమ సిబ్బందితో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో 500 కేజీల రేషన్ బియ్యం స్టాక్ లిస్ట్‌కు పొంతన లేకుండా అధికంగా నిల్వ ఉండటంతోపాటు 50 కేజీల పంచదార స్టాక్ కనిపించక పోవటంతో నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

బస్సుల్లో పురుషులకు సీట్లు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆర్‌టిసి బస్సుల్లో పురుషులకు సీట్లు కేటాయించాలని కోరు తూ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు శుక్రవారం జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటి నుండి ఆర్‌టిసి బస్సుల్లో మగవారితో మహిళలు దౌర్జన్యానికి దిగుతున్న సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్‌టిసి కండక్టర్లు, డ్రైవర్లు కూడా ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. బస్సులో టిక్కెట్లు తీసుకొని కూడా నిల్చొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పురుషులకు సగం సీట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పెంటి శ్రీనివాసరావు, తోమాటి కృష్ణమాచారి, దేవరకొండ శ్రీనివాసరావు, తంగెళ్ల శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన బాలిబోయిన గోవర్ధన్ ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. టాక్టర్‌కు పూజలు చేసేందుకు మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వస్తున్నారు. 65వ జాతీయ రహదారిపై తిరుమలగిరి ఆర్చి సమీపంలోకి రాగానే సికింద్రాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు వేగంగా వెనుక నుండి డాక్టర్‌ను ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న గోవర్ధన్ కుమారుడు వినయ్ (23) అక్కడికక్కడే మృతి చెందారు. గోవర్ధన్, ఆయన భార్య రమాదేవిలకు స్వల్ప గాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న చౌడవరపు రాధాకృష్ణ, తేజోరామ్ గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికులకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ బాబు జగజ్జీవన్ రామ్ భవన్‌లో తొర్లికొండ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ కార్మికులు 150 మందికి మున్సిపల్ కమిషనర్ లోవరాజు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తొర్లికొండ వెంకట్రావు, సీతారామయ్య,డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ,బండారు కేదార్నాథ్ శర్మ,మందడపు సీతారామయ్య, కోప్పుఅనంత సాయి, వైఎస్ఎన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : పేదల సొంతింటి కల సాకారం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. పీఎంఏవై అర్బన్ 2.0 పథకం కింద కొత్తగా గృహాలు నిర్మించుకోవడానికి మంజూరు పత్రాలను ఎమ్మెల్యే శుక్రవారం తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు పట్టణంలో మొత్తం 138 మంది పేద కుటుంబాలకు గాను కొత్తగా ఇల్లు నిర్మించుకోవదానికి అన్ని అనుమతులు వచ్చాయన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చి వారి జీవితాల్లో వెలుగు నింపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయ మన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల, కమీషనర్ మనోజ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: లయన్స్ క్లబ్ ఆఫ్ సంగమం ఆధ్వర్యంలో గత నెలలో క్రాంతి హైస్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన కంటి పరీక్షలలో 350 మందిని పరీక్షించి, వారిలో దృష్టి లోపం ఉన్న 82 మంది విద్యార్థులకు వైఎస్ రావు సహకారంతో ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దృష్టి లోపానికి మొబైల్ వాడకం, పోషకాహార లోపం కారణమని తెలిపారు. కళ్ళజోళ్ళు తీసుకున్న విద్యార్థులందరూ తప్పనిసరిగా వాటిని వినియోగించుకోని దృష్టి లోపం పెరగకుండా చూసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అమ్మాజీ అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ వివిపిఎస్ ఆంజనేయులు, లక్ష్మి శ్రీ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, గాంధీ, చక్రధర్, పాఠశాల కరస్పాండెంట్ మురళి పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ

- రౌడీ షీటర్ హత్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లులో దారుణం జరిగింది. మద్యం మత్తులో ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య చెలరేగిన వివాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ కృష్ణలంకకు చెందిన రౌడీ షీటర్ పిల్ల సాయి, భవానీపురానికి చెందిన రౌడీ షీటర్ అలవల నవీన్ రెడ్డి (25) స్నేహితులు. నవీన్ రెడ్డి గత 2 నెలల క్రితం విజయవాడ నుండి చిల్లకల్లు వచ్చి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో నవీన్ రెడ్డి, పిల్ల సాయి కలిసి చిల్లకల్లులో మందు పార్టీ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ మొదలైంది. తీవ్ర ఆగ్రహానికి గురైన పిల్ల సాయి.. నవీన్ రెడ్డిపై బీరు సీసా పగలగొట్టి విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన నవీన్ రెడ్డిని పిల్ల సాయి అనుచరులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి నవీన్ రెడ్డి మృతి చెందాడని తెలపడంతో నవీన్ రెడ్డిని తీసుకొచ్చిన వారు మతదేహాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

నేలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ప్రపంచ నేలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రవి కిషోర్ మాట్లాడుతూ నేలలను, వాటి ఆరోగ్యాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు. రైతులు నేల ఆరోగ్యం మెరుగుపరుచుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎస్. శివప్రసాద్ మాట్లాడుతూ నేల సారం, నేల ఉత్పాదికత శక్తిని పెంపొందించుకోవడానికి ఆపరాల పంటలను, పచ్చి రొట్టె పంటలను, జీవన ఎరువులను వాడాలని రైతులకు సూచించారు.

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- మెగా పేరెంట్స్ మీట్‌లో వక్తలు

బందరులో పాల్గొన్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మొవ్వ : కృత్తివెన్ను మండలం సంగమూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్ర సాద్ పాల్గొని మాట్లాడారు. అలాగే మొవ్వ పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో కూచిపూడి ఎస్సై పి శిరీష మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ ఉమాశ్రీ, గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** పిల్లలకు క్రమశిక్షణ, సంస్కారం అనే లక్షణాలు అబ్బడంలో తొలి గురువులుగా తల్లిదండ్రుల పాత్ర అమోఘమని ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం మచిలీపట్నం నగరంలోని వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన జార్జ్ కార్నేషన్ హై స్కూల్ టీచర్స్ పేరెంట్స్ మెగా మీటింగ్ కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు - (గన్నవరం) :** గన్నవంర మండల పరిధిలోని గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఎఎంసి మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి, ఎంపీటీసీ మొరం నాగరాణి, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, పాల్గొ న్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, తలితండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఉయ్యూరు సీఐ రామారావు హెచ్ఎం నాగేశ్వరరావు, ఎస్ఎమ్ సి సభ్యులు శివసాయి ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే కడవకొల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎస్ వి శేషగిరిరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఉన్నం చిన్నారి, లక్ష్మణస్వామి, బాబూజి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని తాడంకి, పమిడిముక్కల ఉన్నత పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్ మీట్‌లో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. అలాగే మండలంలోని మేడూరు, కపిలేశ్వరపురం తదితర ఉన్నత పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ సీతారామరాజు, డివైఈవో పద్మజ రాణి, శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మండల పరిధి లోని పులిగడ్డ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రదర్శన, పుస్తక ప్రదర్శన తిలకించారు. ఎంపీపీ తుంగల. సుమతి దేవి, ఎంపీడీవో ఎం. మరియా దేవి, ఎంఈఓ లు అన్నపరెడ్డి. పిచ్చయ్య, ఎన్ శివశంకర్, ప్రిన్సిపాల్ కనపర్తి జాన్, పాల్గొన్నారు. అదేవిధంగా అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, వాసవ్య మహిళా మండలి సభ్యులు సి (సి ఎస్ డబ్ల్యూ ఓ) సిహెచ్. శాంతి, డి సి పి యు భవాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబ డిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె. నాగలక్ష్మి, కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీరా రవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే. విద్యాలత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని ఉలవలపూడిలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కి గ్రామ సర్పంచి పామర్తి కన్య భాస్కరరావు ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరై సమావేశంలో మాట్లాడారు. స్కూల్లో వసతులు, బోధన విధానాల గురించి ఆయన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశంలో చర్చించారు.**ప్రజాశక్తి-కోడూరు :** విద్యార్థుల విద్యాపురోగతి ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు అన్నారు. శుక్రవారం కోడూరు మండలంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారులు టివిఎం రామదాసు, కె నాంచారయ్య, మండల ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలంలోని పురిటిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చల్లపల్లి ఎస్సై కేవైదాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేబిఎల్ శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి రమ్య,,ఏఎంసీ డైరెక్టర్ నాదెళ్ల వెంకట నరసయ్య,, మాజీ ఎంపీటీసీ దేవాభక్తుని గోపాలకష్ణ,ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే చల్లపల్లి నారాయణ రావు నగర్ మోడల్ పాఠశాలలో జరిగిన సమావేశంలో సర్పంచి పైడిపాముల కష్ణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండలం పునాది పాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన సమావేశంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. అలాగే ఈ యనమలకుదురు జడ్పీ హైస్కూల్లో హెచ్ ఎం కే. శిరీష,రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. నాయకులు ఎస్ఎంసి చైర్మన్ కే దేవి సిహెచ్ శేషు, బలగం కొండా, సజ్జ ఏడుకొండలు, ఏసురత్నం, డి నిలిమా, ఎన్. జోజయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** మండల పరిధి నిమ్మకూరులోని ఎన్ఎల్వి ఆర్జి ఎస్ఆర్వి జూనియర్ కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, ప్రిన్సిపల్ లక్ష్మి కుమారి, గ్రామ ఉపసర్పంచ్ నందమూరి ప్రసాద్,ట్రైనీ ఎస్ఐ సత్య కళ,రిటైర్డ్ మేజర్ శ్రీ కష్ణారావు పాల్గొన్నారు. పామర్రు జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాస్, టీచర్ అప్పికట్ల కుమార్, కొండిపర్రులోని ప్రభుత్వ పాఠశాలలో మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక రాజేంద్రనగర్‌లోని పాఠశాలలో స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు డా॥ గోర్జి సత్యనారయణలు, స్థానిక 18వ వార్డులో గర్ల్స్ హైస్కూల్, ఓల్డ్ టౌన్ స్కూల్‌లో పాఠశాలలో దేవరపల్లి కోటిలు పాల్గొన్నారు.

ఘంటసాల పిహెచ్‌సి అభివృద్ధికి విరాళం

విరాళం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అబివృద్ధికి మండవ కుటుంబం తమ వంతు సహకారాన్ని అందించింది. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన కోసం రూ. 50 వేల విరాళాన్ని అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. కీ.శే. మండవ శివరామకష్ణయ్య జ్ఞాపకార్థం, వారి కుమారుడు మండవ సాంబశివరావు సమకూర్చిన రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని, ఆయన తల్లి మండవ వెంకటరత్నమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ కి అందజేశారు. ఈ నిధులను ఆసుపత్రి అభివద్ధికి మరియు రోగుల సౌకర్యార్థం వినియోగించాలని దాతలు కోరారు. వేమూరి వెంకటకష్ణయ్య ఇతర స్థానికులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో నటుడు శివరాజ్‌కుమార్ సందడి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : కన్నడ సూపర్‌స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో సందడి చేశారు. బెంగళూరు విమానాశ్రయం నుంచి శివరాజ్ కుమార్ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు బోండా సిద్దార్థ, గుమ్మడి నరసయ్య చలనచిత్ర డైరెక్టర్ పరమేశ్వర్ ఇవరాలే, పలువురు అభిమాన సంఘాల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం తాను కథానాయకుడిగా నటించబోతున్న గుమ్మడి నరసయ్య ప్యాన్ ఇండియా మూవీ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచకు రోడ్డు మార్గంలో వెళ్లారు.

దేవస్థానం పునఃనిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పెనమకూరు గ్రామం మాజీ సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు బ్రదర్స్ దేవాలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు విరాళం ఇచ్చారు. శుక్రవారం గ్రామంలో శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం పునఃనిర్మాణం కి సంబందించిన సమావేశం శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా అధ్యక్షన జరిగింది. సూరపనేని సుబ్రహ్మణ్యం, సూరపనేని వెంకటేశ్వరరావు దేవస్థానం పునఃనిర్మాణంకి సంబంధించి విరాళానికి అందించారు. ఈ మేరకు ఆలయ ఈవో దుర్గా నాగేశ్వరరావుకు హామీపత్రం అందించారు. సుమారు కోటి రూపాయలు వ్యయం డిపాజిట్‌కు సంబందించి పిజిఎఫ్ అమౌంట్ రూ. 35 లక్షలు, నిర్మాణంకు సంబంధించి రూ.15 లక్షలను మొత్తం రూ. 50 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ రైతు ప్రభుకుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కాసరనేనివారిపాలెం గ్రామంలోని పంచాయతీ ఆవరణలో కాసరనేనివారి పాలెం గ్రామానికి చెందిన కాసరనేని ప్రభు కుమార్‌ను సన్మానించారు. వరల్డ్ సాయిల్ డే, ధర్తీ మాత బచావో సందర్భంగా పసుపు సాగులో వినూత్న పద్ధతులు ఆచరించినందుకుగాను ప్రభు కుమార్‌కు బెంగళూరులో జరిగిన ఉద్యాన శాఖ సదస్సులో ఉత్తమ రైతుగా అవార్డు ప్రదానం చేశారు. అందుకుగాను వ్యవసాయ అధికారులు, గ్రామ రైతులు, నాయకులు ప్రభు కుమార్‌ను శుక్రవారం సన్మానించారు. గ్రామ సర్పంచ్ పెద్దు వరప్రసాద్, రిటైర్డ్ లెక్చరర్ దమ్మలపాటి శివరామకృష్ణ,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ స్వర్ణలత, కంకిపాడు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

దీపోత్సవంలో పాల్గొన్న విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కు వెంకట శ్రీనివాస్ తిరుమల తిరుపతి దేవస్థానంలో మాడవీధులలో అత్యంత పవిత్రంగా భావించే దీపోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. గురువారం సాయంత్రం పౌర్ణమిని పురస్కరించుకొని దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని, దీపాన్ని చేత పట్టి మాడవీధులలో భక్తిశ్రద్ధలతో దీపోత్సవంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిని కలిసినట్లు తెలిపారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి -నాగాయలంక : మండల పరిధిలో గల సొర్లగొంది, గణపేస్వరం పాఠశాల లలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 సందర్భంగా సొర్లగొంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పొలాలలో గడ్డి మైదానాలలో పనిచేసేవారు స్క్రబ్ టైఫస్ వ్యాధికి కారణమైన పురుగుల నుంచి జాగ్రత్త వహించాలన్నారు. స్టోర్ రూమ్‌లో, గేదెల పాకల దగ్గర, పేరుకుపోయిన చెత్తాచెదారం పేడ వంటి వ్యర్ధపదార్థాల వద్ద, గడ్డిలో ఈ పురుగులు ఉండే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని, లేనిచో ఈ పురుగుల వల్ల ఈ వ్యాధి ప్రజలకు సోకుతుందని అన్నారు. జ్వరం, శరీరంపై దద్దుర్లు లాంటి మచ్చలు కనిపించినచో వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్క్రబ్టైఫస్ వ్యాధి చికిత్స కు ఉపయోగించే యాంటీబయోటిక్స్ ఎజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్ మాత్రలు అందుబాటులో ఉన్నాయన్నారు. సొర్లగొంది పాఠశాల చైర్మన్ తమ్ము శివాజీ, గ్రామ సర్పంచ్ వనమాల నాంచారమ్మ, హెచ్ఎం కోట. విజయనిర్మల పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి -నాగాయలంక : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నాగాయలంకలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, యువ నాయకులు సింహాద్రి వికాస్ పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా బూత్ కమిటీల విభాగం అధ్యక్షులు మద్ది చిన్న, వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ చెన్ను రంగారావు, వైఎస్ఆర్సిపి జిల్లా కమిటీల సభ్యులు తోట సాయిబాబు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బీసాబత్తుని ప్రసాద్, చిట్టా బాలమురళీ పాల్గొన్నారు.

మోపిదేవిలో పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగిస్తాం

- ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరజాలుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం ఎదురుగా మోపిదేవి ప్రధాన సెంటర్ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గత ఐదు రోజుల కిందట కొంత ఆక్రమణ తొలగించగా మిగతా ఆక్రమణను శుక్రవారం నుంచి తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మెప్మా పి.డి పెనుమూడి సాయిబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆక్రమణలు తొలగించేలా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి ఎంతో పుణ్యక్షేత్రంగా విరాజుల్లుతోందని, ఈ క్షేత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ప్రధాన సెంటర్ ప్రాంతం రద్దీగా మరి భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదివారం ,మంగళవారాల్లో ట్రాఫిక్‌కు మరింత ఎక్కువగా ఉండడంతో ఆక్రమణ తొలగింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మోపిదేవి నుండి చల్లపల్లి వైపు రోడ్డుకి ఇరువైపులా పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించి సెంటర్ ప్రాంతం అంతా సుంద రంగా తీర్చిదిద్దుతా మన్నారు. విద్యుత్ స్తంభాలు సైతం వెనక్కి జరిపి రోడ్డు వెడల్పు చేసేందుకు చర్యలు చేపడు తున్నట్టు తెలిపారు. గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో రామకోటేశ్వరరావు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు, ఆర్ఎంపి వైద్యశాలల్లో డిఎంహెచ్ఒ తనిఖీలు

ప్రజాశక్తి-పామర్రు : నిబంధనలకు విరుద్ధంగా పామర్రు లో నిర్వహిస్తున్న ఆరు ప్రథమ చికిత్స కేంద్రాలను (ఆర్.ఎం.పి)జిల్లా వైద్య శాఖ అధికారి డా పి.యుగంధర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ కేంద్రాలలో ఐవి సెట్లు, ఐపి బెడ్లు, హై పోటెన్సీ యాంటీబయటిక్స్ వాడటాన్ని గమనించి ఈ ఆరు ప్రథమ చికిత్స కేంద్రాలను తక్షణము మూసివేయాలని ఆదేశించారు. ఈ మేరకు చల్లపల్లి, గుడివాడ రోడ్ల లోని శివ క్లినిక్,రోహిణి క్లినిక్,లక్ష్మి క్లినిక్,వెంకటేశ్వర స్వామి క్లినిక్,ప్రజా వైద్యశాల,ఇందిరా క్లినిక్ ఆర్ఎంపీ వైద్యులకులకు షోకాజు నోటీసులు ఇచ్చి మూడు రోజులలోగా సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కనుమూరు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ జి షాన్ ఖాన్, ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్,సూపర్వైజర్ విజయ సారథి, స్టీవెన్,దీప్తి,సింధు,ఎంపీహెచ్ఏ టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో ప్రతిఒక్క రహదారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రణాళిక నిధులు రూ.2.50 కోట్లతో చేపడుతున్న బైపాస్ రోడ్డు అభివద్ధి పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 అడుగుల మేర 2.8 కిలోమీ టర్ల వరకు రహదారి అభివద్ధి పనులు ప్రారంభించామని, త్వరలో రోడ్డుకు ఇరువైపులా రూ.1.50 కోట్ల మున్సిపల్ నిధులతో సిసి డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఆర్అండ్‌బి అధికారులు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఉద్యోగుల రక్తదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం.రామ్మోహన రావు అన్నారు. విజయవాడ టిక్కిల్ రోడ్డులోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ బ్యాంక్ హౌస్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆపరేషన్స్ సర్కిల్ హెడ్ మధుసూదన్ అవధాని, బ్యాంక్ బిజినెస్ రీజినల్ హెడ్ సీహెచ్ పవన్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు మధుసూదన్‌తో కలిసి రామ్మోహన్‌రావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆపరేషన్స్ సర్కిల్ హెడ్ మధుసూదన్ అవధాని మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఏటా రక్తదాన శిబిరాలను నిర్వహించడంతో పాటు మొక్కలు కూడా నాటుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు. బిజినెస్ రీజినల్ హెడ్ సీహెచ్ పవన్ మాట్లాడుతూ.. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తరపున దేశ వ్యాప్తంగా 17వ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.

హైలైఫ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని హోటల్ నోవా టెల్‌లో హైలైఫ్ జెవెల్ ఎగ్జిబిషన్ శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను సినీ నటి ఆషు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వాహకులు డొమినిక్ మాట్లాడుతూ హైలైఫ్ ఎగ్జిబిషన్ దేశంలోనే అతి పెద్దదిగా ఉందని అన్నారు. డైమండ్ జెవెల్, టెంపుల్ జెవెల్, గోల్డ్, ప్లాటినం, అన్ని రకాలైన ఆభరణాలు, వస్త్రాలు ఉంటాయని అన్నారు. 75కు పైగా వివిధ బ్రాండ్స్ ఉన్నాయని, రానున్న వివాహాది, శుభకార్యాలకు అన్ని రకాలుగా ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 7వ తేదీ వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

మోగ్లీ చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో మోగ్లీ చిత్ర యూనిట్ సందడి చేసింది. పార్వతీపురం అడవి నేపథ్యంతో రూపొందిన యాక్షన్ అండ్ లవ్ స్టోరీ మోగ్లీ చిత్రమని... ఈ చిత్రం ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుందని హీరో రోషన్ కనకాల తెలిపారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని ఓ హెూటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోషన్ కనకాల మాట్లాడుతూ కలర్ ఫోటో లాంటి బ్లాక్ పోస్టర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన సందీప్ రాజ్ దర్శకత్వంలో తాను హీరోగా నటించడం తనకు గొప్ప అవకాశమని చెప్పారు. అడవి నేపథ్యంలో ఒక గిరిజనుడు చెవిటి, మూగ ప్రేమికురాలిని క్రూరమైన అధికారి నుండి కాపాడుకునే కథే మోగ్లీ అని వివరించారు. పార్వతీపురం, పాడేరు అటవీ ప్రాంతంలోని అందమైన ప్రాంతాల్లో చిత్రీకరణ జరిగిందని చెప్పారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రమోషన్లలో భాగంగా విజయవాడకు రావడంతో ఇక్కడి విద్యార్థులు, యువత నుంచి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు కాలభైరవ చక్కటి సంగీతాన్ని అందించారని, నిర్మాతలు విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఎంతటి ఖర్చుకైనా వెనకాడకుండా చిత్రాన్ని నిర్మించారని రోషన్ ప్రశంసించారు. హీరోయిన్ మీనాక్షి తన తొలి చిత్రంతోనే నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. హీరోయిన్ మీనాక్షి మాట్లాడుతూ తనకు ఇది మొదటి చిత్రమని చెప్పారు. మూగ, చెవిటి క్యారెక్టర్‌లో నటించడానికి ఎంతో కష్టపడ్డానని, ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నానని చెప్పారు.

పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

- **కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు డి.వెంకటేశన్**

ప్రజాశక్తి-విజయవాడ : కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ (సంగీత నాటక అకాడమీ), రాష్ట్ర పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో తుమ్మలపల్లి కళా క్షేత్రంలో 2025 ఎడిషన్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి.వెంకటేశన్ తెలిపారు. గుణదలలోని పార్క్ హయత్ హోటల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామితో కలిసి వెంకటేషన్.. కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో 6వ తేదీ ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంస్కృతిక కేంద్రంగా తరచుగా పరిగణించబడే విజయవాడ ఈ ప్రాంతానికున్న గొప్ప సంగీత వారసత్వాన్ని పురస్కరించుకొని సంగీత ప్రియులను అలరించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో శాస్త్రీయ కర్ణాటక సంగీతాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా 2025 సంవత్సరానికి తెలుగు సంగీత సంప్రదాయాల గొప్పతనం అనే థీమ్ సంగీత సంప్రదాయాలను హైలైట్ చేస్తుందన్నారు. హరికథ, సంకీర్తన, వీణా కచేరీలు, గాత్ర కచేరీలు, పంచరత్న కతులు వంటి సామూహిక ప్రదర్శనలు ఉంటాయని, ప్రఖ్యాత

సంగీత కళాకారులు, రాష్ట్రంతోపాటు, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సంగీత సంస్థలు నుండి విద్యార్థులు పాల్గొంటారన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం దాని సంగీత ప్రదర్శనలతోపాటు క్రాఫ్ట్ బజార్లు, చేనేత ప్రదర్శనలు, స్థానిక కళాకారులు, నేత కార్మికులు సమగ్ర సాంస్కృతిక ప్రదర్శనలు అందిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టార్ హెూటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖలు, సాంస్కృతిక (సంగీత నాటక అకాడమీ), స్టార్ హెూటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో కష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిస్తున్నా మన్నారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చేతివత్తులు, నేత కార్మికులకు ప్రోత్సాహ కరంగా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే కృష్ణ వేణీ సంగీత నీరాజనంలో 98 మంది కళాకారులతో మొత్తం 18 కచేరీలు కనువిందు చేయనున్నాయని స్వామి తెలియజేశారు. తదనంతరం కష్ణ వేణీ సంగీత నీరాజనం కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

సమస్యల పరిష్కారానికి న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ : న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కోసం రాష్ట్రంలోని న్యాయవాదులు ధర్నా చౌక్‌లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది న్యాయవాదులు హాజరై వారి హక్కుల కోసం, న్యాయదుల పరిరక్షణ చట్టం కోసం 50 గంటల నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షులు, బెజవాడ బార్ అధ్యక్షుడు ఎ కె బాష దీక్ష చేస్తున్న న్యాయవాదులకు సంఘీభావం తెలియజేసి, న్యాయవాదులు పరిరక్షణ చట్టం కోసం ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు రిప్రజెంటేషన్ ఇచ్చామని ఈ సందర్భంగా అన్నారు. దానికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని వాటికోసం కమిటీని కూడా వేసామని, న్యాయవాదులు పరిరక్షణ చట్టం అమలు అయ్యే వరకు పోరాడుతామని , హక్కుల కోసం పోరాడే వారికి మద్దతు ఇస్తామని బాషా తెలిపారు.

పంటల బీమాపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) కింద రాబోయే పంట బీమా వారోత్సవంలో అవగాహన కల్పించిందని సంస్థ ప్రతినిధి అనిల్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ఈ వేడుకలో పంట బీమా ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన పెంచడం, వారి వ్యవసాయ జీవనోపాధిని భద్రపరచడానికి పిఎంఎఫ్‌బివై పథకాన్ని బాగా నావిగేట్ చేయడంలో వారికి సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇందులో ఫసల్ బీమా పాఠశాలలు, రైతు వర్క్‌షాప్‌లు, కిసాన్ మేళాలు, మహిళా రైతులను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక నమోదు-ఆధారిత పరస్పర చర్యలు వంటి వివిధ విస్తతమైన కార్యక్రమాల కార్యకలాపాలు ఉన్నాయని తెలిపారు.

విలువలు కలిగిన నాయకుడు గుమ్మడి నరసయ్య

- **కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్**

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, విజయవాడ సిటీ : రాజకీయాల్లో విలువలు కలిగిన రాజకీయ నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్‌లో నటిస్తున్నట్లు కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తెలిపారు. మంచి దర్శకుడు దొరికితే చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో కూడా నటిస్తానని చెప్పారు. ప్రజలకు నరసయ్య చేసిన సేవలు తెలియజేయాలనే ఉద్దేశంతో హీరోగా ఈ చిత్రంలో నటిస్తున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను కన్నడ సినీ హీరో శివరాజ్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందజేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు రాజకీయ నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్‌లో నటిస్తున్నట్టు తెలిపారు. విలువలతో కూడిన నాయకుడి జీవిత కథలో నటించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. రాంచరణ్ నటిస్తున్న "పెద్ది" చిత్రంలో కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్టు చెప్పారు. కన్నడ

ప్రజల మాదిరిగానే తెలుగు ప్రేక్షకులు తనను ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చుడంతో గుమ్మడి నరసయ్య పాత్రను వెంటనే అంగీకరించినట్టు వివరించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు తెలియజేయాలనే ఉద్దేశంతో హీరోగా ఈ చిత్రంలో నటిస్తున్నానని చెప్పారు. దర్శకుడు పరమేశ్వర్ యుగాలే మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసిన ఒక గొప్ప వ్యక్తిని, ఆ వ్యక్తి జీవిత కథను నేటి తరానికి తెలియజేసేందుకే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. శనివారం పాల్వంచలో ప్రజల సమక్షంలో ఈ చిత్ర షూటింగ్ ఘనంగా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.

విఎంసి వాహనాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

- **ధ్యానచంద్ర**

ప్రజాశక్తి-విజయవాడ : నగర వ్యాప్తంగా శానిటేషన్ నిర్వహణకు వినియోగించే విఎంసి వెహికల్ డిపోలోని వాహనాల కండిషన్‌పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి, వాటిని పర్యవేక్షించాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. శుక్రవారం లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, రమేష్ హాస్పిటల్ రోడ్డు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, పటమట హై స్కూల్ రోడ్డు, పంట కాలువ రోడ్డు, మహాత్మా గాంధీ రోడ్డు, ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ శానిటేషన్‌కు వినియోగించే వాహనాల నిర్వహణ తీరు పరిశీలించారు.ముందుగా ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, వాహనాల నిరంతర పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని, అధికారులు నగరపాలక సంస్థ వారి సొంత వాహనాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, అద్దెకు తీసుకునే వాహనాలైనా ఏజెన్సీ వారి సమన్వయంతో కండిషన్లో ఉండేటట్టు ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డులో మరుగుదొడ్ల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని, రమేష్ హాస్పటల్ రోడ్డు గురునానక్ కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్న గుంతలను త్వరగా పూడ్చాలని అధికారులను ఆదేశించారు. పటమట హై స్కూల్ రోడ్లో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మొక్కలను నాటి హరితాన్ని పెంచాలని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మకాల్లో స్కోడా ఆటో వృద్ధి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బీ స్కోడా ఆటో ఇండియా తన వృద్ధి ఊపును కొనసాగిస్తోందని, భారతదేశంలోకి ప్రవేశించినప్పటి నుండి అమ్ముడైన 5 లక్షల యూనిట్ల మైలురాయిని దాటిందని స్కోడా ఆటో డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. నగరంలోని స్కోడా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 2025 చివరి నెలలో బ్రాండ్ దేశంలో 5,491 యూనిట్లను విక్రయించిందని, గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 90 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. స్కోడా ఆక్టేవియా యూనిట్ బుకింగ్లు ప్రారంభమైనప్పటి నుండి 20 నిమిషాల్లోనే అమ్ముడైందని తెలిపారు .

మోదుగు ఆకుపై సావిత్రి చిత్రం

ప్రజాశక్తి -జగ్గయ్యపేట: మహానటి సావిత్రి జయంతి సందర్భంగా పట్టణానికి చెందిన అల్లి చంద్రశేఖర్ మోదుగు ఆకుపై సావిత్రి బొమ్మను అద్భుతంగా చిత్రీకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. సాంఘిక, పౌరాణిక చిత్రాల్లో తనకు తానే సాటి అనిపించుకుని, మహానటిగా కీర్తి గడించిన సావిత్రి జయంతి సందర్భంగా మోదుగు ఆకుపై బ్లాక్ మార్కర్ పెన్నుతో అద్భుతంగా చిత్రీకరించారు.